# సింహ నందినీ నృత్యం

సింహ నందనీ నృత్యం దేవాలయ సాంప్రదాయ నృత్యం. ఇది చాలా ప్రాచీనమయిన నృత్యం. దేవుళ్ల ఉత్సవాలల్లో బ్రహ్మోత్సవాలసమయంలో ఈ నృత్యాన్ని గుళ్లలో ప్రదర్శించేవారు. ఆలయం బయట నేలను కొంతమేర అలికి శుభ్రపరచి రంగులు ఉంచేవారు. నృత్యకారులు పాటకు మేళతాళ వాద్యాలకనుగుణంగా నృత్యం చేస్తూ రంగులను తమ కాళ్లతో ఆ సంబంధిత దేవుని వాహనం బొమ్మగీసేవారు. అనగా అమ్మవారయినచో సింహంబొమ్మ, కుమారస్వామి అయినచో ఆయన వాహనమైన నెమలిబొమ్మ గీసేవారు. ఉత్సవవిగ్రహం ఉన్న రథం వాహన రూపంగా గీయబడిన ముగ్గుపై వెళ్లటం ఆ గ్రామానికి అన్ని విధాలుగా శుభసూచకంగా భావించేవారు. ఈ కళ కనుమరుగై కేవలం గ్రంథములలో మాత్రమే నిక్షిప్తమై ఉంది. ౨౦ సంవత్సరాల క్రితం శ్రీ సి.ఆ.ఆచార్యులు గారు ఈ దేవాలయ సాంప్రదాయ నృత్యాన్ని వెలికి తీసి, కళాకారులను తీసికొని వచ్చి ప్రదర్శనలు ఇచ్చుట మొదల్లు పెట్టారు. ఎంతో నైపుణ్యంతో చేసిన ఈ నృత్యానికి ప్రజాదరణ లభించింది. దరిమిలా శ్రీ ఆచారిగారి కుమార్తె అయిన శ్రీమతి ఓలేటి రంగమణి గారు ఈ నృత్య ప్రచారానికి కృషిచేసి ఎంతో మంది కళాకారులను తయారుచేస్తున్నారు. వీరి సారథ్యంలో ఈ నృత్యం భారతదేశంలో చాలాచోట్ల ప్రదర్శించుటే కాక విదేశాలలో కూడా ప్రదర్శనలిచ్చి ఈ నృత్యానికి పేరు ప్రతిష్టలు తీసికొనివచ్చారు. ప్రస్తుతం కూడా ఈ నృత్యం వ్యాప్తికి కృషిచేయుచున్నారు.



పూర్వం ఈ నృత్యాన్ని నేలపై రంగులతో నృత్యం చేస్తూ ప్రదర్శించేవారు. కానీ ఇప్పడు మారిన పరిస్థితులబట్టి రంగస్థలంపై పెద్ద గుడ్డతో తయారుచేసిన పెద్ద పటంపై స్టేజీమీద చెక్కల మధ్య బట్టను అమర్చి రంగులు ఉంచి నృత్యం చేసి వాహనం యెక్క రూపాన్ని నృత్యంతో రూపొందించుచున్నారు. ఈ నృత్యానికి పాటగాళ్లతో పాటు మృదంగం, వయోలిన్, వీణ, ఫ్లూట్, తాళముల వాయిద్య సహకారముంటుంది.

ఈ నృత్యానికి మంచి ప్రజాదరణ లభిస్తోంది.